జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం | 20 | అక్టోబర్ | 2024 • పేజీలు : 6



## కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

*జగిత్యాల, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి*

శనివారం రోజున కలెక్టరెట్ లోని సమావేశ మందిరంలో ఖరీఫ్ 2024-25 సీజన్ కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు, ఖరీఫ్ మరియు రబీ 2023-24 సీజన్ కి సంబంధించి కస్టమ్ మిల్లింగ్ బియ్యం (సిఎంఆర్) డెలివరి పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

మిగతా 2 లో...



- చీకట్లో ఢిల్లీ పెద్దలను కలిసి డబ్బు సంచులు అప్పగించింది మీ అయ్యే
- ఇతర రాష్ట్రాల ఎన్నికలకు డబ్బు మూటలు పంపింది కేసీఆరే
- మీకు దోస్తీ లేకుంటే ఆ కేసులు సీబీఐకి అప్పగించమనండి మీ సంగతి అప్పుడు తెలుతుంది
- మాకు... రేవంత్ తో దోస్తీ అవసరమేంది?
- కేటీఆర్ అహంకారంతోనే బీఆర్ఎస్ కు ఈ దుర్గతి
- నీ బాధ భరించలేకే మీ అయ్య ఫాంహౌజ్ లో పండుకున్నడు
- ఆయనవల్లే ఆ పార్టీ సర్వనాశనం కాబోతోంది
- కేటీఆర్ ట్వీట్ పై ఘాటుగా నిప్పులు చెరిగిన కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్

# కాంగ్రెస్ తో.. దోస్తీ చేసేది మీ అయ్యే...

*కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి*

నాకు రేవంత్ రెడ్డితో దోస్తానా ఉంటే మీ ప్రభుత్వం పడిపోయే ప్రమాదముందని ఇట్ల మీడియా ముందు మాట్లాడతమా? నేనే కాదు. ఎవరితోనైనా దోస్తానా? ఉంటే ఫోన్ లో మాట్లాడుకుంటరే తప్ప మీడియాతో మాట్లాడరు కదా అంతెందుకు మీ అయ్యకు కాంగ్రెస్ పెద్దలతో దోస్తానా ఉంది కాబట్టే ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం కేసుల్లో అరెస్ట్ కాకుండా తప్పించుకునేందుకే చీకట్లో ఢిల్లీకి పోయి కాంగ్రెస్ పెద్దలతో మాట్లాడుకుని డబ్బు సంచులు ఇచ్చి వచ్చింది వాస్తవం కాదా? ఆ కేసులు విచారణకు రాకుండా ఢిల్లీ పెద్దల ముందు సాగిలపడ్డది నిజం కాదా అని అన్నారు. అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాజీ మంత్రి కేటీఆర్ పై

మిగతా 2 లో...






2 లో..

## అపర భద్రాద్రికి ఆదరణ కరువు...

హామీలన్నీ ఎన్నికల కొరకే...

ఇల్లందకుంట రామాలయంకు అభివృద్ధి నిధులు ఎక్కడ...?

గత వైభవానికి " మెరుగులు " దిద్దడమే ప్రభుత్వాల " గొప్ప" తనమా ?

కాకతీయుల అద్భుత " కళాసృష్టికి సిర్సపల్లి " శివాలయమే " తార్కాణం

దేవాలయాలపై రాజకీయపరమైన కుహనాశక్తుల " నీలి నీడలు "

" యునెస్కో " వారు స్పందించే వరకు మనవాళ్లు " గాఢ నిద్రలోనే "



## పోలీసు కుటుంబాలకు భద్రతా చెక్కులు అందజేత

*కరీంనగర్ క్రైం, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి*



కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ లో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణంగా మరణించిన పోలీస్ అధికారుల కుటుంబాలకు శనివారం అడిషనల్ డీసీపీ ఎ.లక్ష్మినారాయణ భద్రత చెక్కులు అందజేశారు,ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ సీసీఆర్బి నందు విధులు నిర్వహిస్తున్న కె.లింగారెడ్డి గుండెపోటుతో మరణించగా భద్రత విభాగం నుండి మంజూరైనా రూ.16 లక్షల చెక్కును అలాగే ఏ.ఆర్. విభాగంలో విధులు నిర్వహిస్తు అనారోగ్య కారణంగా మృతిచెందిన హెడ్ కాన్స్టేబుల్ ఎం.శ్రీనివాస్ రూ. 8 లక్షల చెక్కు,ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో గుండెపోటుతో మృతిచెందిన కానిస్టేబుల్ టి.కుమారస్వామి రూ. 8 లక్షల చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందచేసినట్లు తెలిపారు,ఈ చెక్కులు అందజేసిన కార్యక్రమంలో సీపీవో జూనియర్ అసిస్టెంట్ కళ్యాణి ఉన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి.. జడ్జి దుర్గం గణేష్**

*సుల్తానాబాద్, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి*




విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. మండల న్యాయ సేవాదికారా సంస్థ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని దుబ్బపల్లి నిగమ ఇంజనీరింగ్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి దుర్గం గణేష్ మాట్లాడుతూ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందాలనే ఉద్దేశ్యంతో చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా మండల న్యాయ సేవాదికార సంస్థ పనిచేస్తుందని అన్నారు. నేరాలు అదుపు చేయడంలో విద్యార్థులు తమవంతు బాధ్యత తీసుకోవాలని సూచించారు. కళాశాలలో ర్యాగింగ్ చేయడం నేరమని అన్నారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవిస్తూ సమాజంలో తమ కంటూ మంచి గుర్తింపు వచ్చేలా విద్యార్థులు లక్ష్యం వైపు పయనించాలని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు అయితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం నిగమ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో జడ్జి దుర్గం గణేష్ తో పాటు న్యాయవాదులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏజీపీ ఆవుల లక్ష్మీరాజం, లోక్ అదాలత్ సభ్యులు పబ్బతి లక్ష్మీకాంతరెడ్డి, న్యాయవాదులు మేకల తిరుపతి రెడ్డి, వోడ్నాల రవీందర్, నిగమ కళాశాల చైర్మన్ గోపాల్ రెడ్డి లతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ పట్ల ప్రభుత్వ వ్యవహార శైలి అప్రజాస్వామికం

**–నిరుద్యోగ సమస్యలపై మాట్లాడే అర్హత కేటీఆర్ కు లేదు**

**బీజేపీ సీనియర్ రాష్ట్ర నాయకులు కొట్టె మురళీకృష్ణ**



*కరీంనగర్ బ్యూరో, ప్రజాజ్యోతి*

నిరుద్యోగులకు సంఘీభావంగా గ్రూపు వన్ అభ్యర్థులకు మద్దతు తెలిపిన కేంద్ర మంత్రి బండి సంజయ్ పట్ల ప్రభుత్వ వ్యవహార శైలి అప్రజాస్వామికమని, రాష్ట్ర ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమని బిజెపి సీనియర్ రాష్ట్రనాయకులు కొట్టే మురళీకృష్ణ అన్నారు. రాష్ట్రప్రభుత్వ విధానాలు నిరుద్యోగుల పాలిట శాపంగా మారాయన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అవగాహన రాహిత్యంతో వివిధ వర్గాల ప్రజలు వేలమంది రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం చోద్యచూస్తుందన్నారు. నిరుద్యోగుల పక్షాన మాట్లాడే అర్హత మాజీ మంత్రి కేటీఆర్ కు లేదని, అధికారంలో ఉన్నామని భ్రమలో కేటీఆర్ అహంకారంతో మాట్లాడడానికి సిగ్గుండాలన్నా రు. జీవో నెంబర్ 29 ద్వారా నిరుద్యోగులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. జీవో నెంబర్ 29 ని రద్దు చేయాలనే డిమాండ్ న్యాయబద్ధమేనన్నారు. ఉద్యోగాల ఉపాధి కల్పనలో రాష్ట్రప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, గ్రూప్ 1 బాధితులకు న్యాయం చేయాలని, ప్రభుత్వం వారితో చర్చలు జరపాలని, గ్రూప్ 1 పరీక్షలను వెంటనే రీ షెడ్యూల్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రిజర్వేషన్లను రద్దుచేసి బడుగు బలహీన వర్గాల నిరుపేద నిరుద్యోగుల పొట్ట కొట్టడమే లక్ష్యంగా జీవో నెంబర్ 29 ని తీసుకొని వచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్**



*సుల్తానాబాద్ అక్టోబర్ 19, ప్రజా జ్యోతి*

పెద్దపెల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేసిన అంతటి అన్నయ్య గౌడ్ వారితో పాటుగా ఎమ్మెల్యే విజయ రమణారావు రామగుండం ఎమ్మెల్యే మక్కా సింగ్ ఠాగూర్ ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే వడ్లూరి లక్ష్మణ్ కుమార్ సీనియర్ నాయకులు మినపల ప్రకాష్ రావు ఊట్ల వరప్రదీప్ పెద్దపెల్లి జిల్లా రైస్ మిల్లర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు నగునూరి అశోక్ తో పాటు దుగ్యాల సంతోష్ రావు అంతటి సాగర్ పలువురు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయ చైర్మన్ కు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు



పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయం చైర్మన్ గా నియమితులైన సందర్భంగా మొదటిసారిగా సుల్తానాబాద్ పట్టణానికి విచ్చేస్తున్న సందర్భంగా శనివారం సాయంత్రం అంతటి అన్నయ్యగౌడ్ కు ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు గర్రెపల్లి నుండి సుల్తానాబాద్ పట్టణం వరకు ఘనంగా బైక్ ర్యాలీతో స్వాగతం పలికి అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి బస్టాండ్ కూడలి వరకు ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు అనంతరం పలువురు కాంగ్రెస్ నాయకులు అంతటి అన్నయ్యగౌడ్ కు పూలగుచ్చం అందించి ఘనంగా శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మినపాల ప్రకాష్ రావు చిలుకసతీష్ దుగ్యాలసంతోషరావు పన్నాలరాములు అబ్బాయిగౌడ్ సంతోష్ రావు సాయిరి మహేందర్ పొన్నం చంద్రయ్య గౌడ్ అమీర్ శెట్టి తిరుపతి తోపాటు కాంగ్రెస్ నాయకులు అభిమానులు పలువురు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తో దోస్తీ చేసేది మీ అయ్యే...

(మొదటి పేజీ తరువాయి...)

నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ ను కాపాడేందుకు బండి సంజయ్ తాపత్రయపడుతున్నారంటూ కేటీఆర్ చేసిన ట్వీట్ కు తీవ్రస్థాయిలో ఘాటుగా బదులిచ్చారు. శనివారం ఉదయం పార్టీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చిన బండి సంజయ్ మీడియా కేటీఆర్ చేసిన ట్వీట్ ను ప్రస్తావించగా దానిపై స్పందించారు. మీరు పదేళ్లు అధికారంలో ఉన్నరు కదా రేవంత్ రెడ్డిపై ఓటుకు నోటు కేసు ఉన్నది కదా ఎందుకు తేల్చలేకపోయారు? ఎందుకు ఆ కేసును నీరుగార్చారుకదా రేవంత్ తో దోస్తానా ఉన్నది మీకా, మాకా అనీ బదిలీచ్చారు. కేటీఆర్ అహంకారంవల్లే బీఆర్ఎస్ పార్టీకి ఇయాళ ఈ గతి పట్టింది. అయినా కేటీఆర్ కు అహంకారం తగ్గలే. అందుకే బీఆర్ఎస్ గ్రాఫ్ పెరిగే పరిస్తితి కూడా లేదు. ఆయన బాధ భరించలేకే వాళ్ల అయ్య కేసీఆర్ ఫాంహౌజ్ కే పరిమితమై పండుకున్నడు. కేటీఆర్ వల్ల ఆ పార్టీ పూర్తిగా సర్వనాశన మవడం ఖాయంమన్నారు. కేటీఆర్ ఏదో ఒక పేపర్ చూసి మొరుగుడు కాదు, నిరుద్యోగులను లాఠీఛార్జ్ చేయించింది మీ అయ్యే కదా రైతులు, మహిళలు, ఉద్యోగులు, ఉపాధ్యాయ, విద్యార్థి వర్గాలను లాఠీలతో కొట్టించింది మీరు కాదా అని ప్రశ్నించారు. దానికి ముందు సమాధానం చెప్పాలన్నారు. అయ్యప్ప సొసైటీ విషయంలో పైసలు దండుకుంది మీరు కాదా? మా గురించి మాట్లాడే నైతిక అర్హత మీకు లేదన్నారు. మూసీలో స్టే చేయడానికి మాకేం పనిలేదా?... కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది? ఫోన్ ట్యాపింగ్ లో కేసీఆర్ పేరుంది. ఆయన చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని వాంగ్మూలం ఇచ్చారు కదా? ఎందుకు చర్యలు తీసుకోలేదు? వాళ్లకు దమ్ముంటే సీబీఐకి కేసు అప్పగించండి... మీ ఇద్దరి మధ్య లాలూచీ లేకుండా సీబీఐకి కేసు అప్పగించాలి. కేసీఆర్ ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దలతో లాలూచీ పడలేదంటే మూటలు అప్పగించలేదనుకుంటే దమ్ముంటే సీబీఐకి ఫోన్ ట్యాపింగ్ కేసు అప్పగించాలన్నారు.

## ముత్యాలమ్మ ఆలయంలో విగ్రహాలను ధ్వంసం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి..

**– విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దల్ ధర్నా**



*కోరుట్ల, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి*

తెలంగాణ రాష్ట్రంలో హిందూ దేవత మూర్తులను ధ్వంసం చేస్తున్న దోషులను కఠినంగా శిక్షించాలని విశ్వ హిందూ పరిషత్ భజరంగ్ దల్ అధ్వర్యంలో నంది చౌరస్తా వద్ద ధర్న చేసి కోరుట్ల ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఆర్డీఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాన్ని.. ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కుట్ర కోణంతో మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్న సంఘ వ్యతిరేక ద్రోహులను పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని అన్నారు.. ఇలాంటి పరిణామాల వల్ల హిందువుల మనోభావాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దల్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై జర్నలిస్టుల ధర్నా

**– జర్నలిస్ట్ సుదర్శన్ రెడ్డి పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి**

**– కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్**




*కోరుట్ల, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి*

కోరుట్ల పట్టణంలో జాతీయ రహదారిపై ఇల్లెందుల మండలంలో జర్నలిస్ట్ సుదర్శన్ రెడ్డి పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ కోరుట్ల బస్టాండ్ వద్ద ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ మాట్లాడుతూ జర్నలిస్టుపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు రెండు రోజుల్లో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాలలో కావలిసిన అన్నీ వసతులు ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలని అధికారులని ఆదేశించారు. జిల్లాలో ప్రత్యేకంగా సన్నరకం వరి ధాన్యం కొనుగోలు కొరకు ఏర్పాటు చేసిన 63 కొనుగోలు కేంద్రాలకి ప్రత్యేకంగా వ్యవసాయ విస్తరణ అధికారులని (ఏఈఓ) ట్యాగింగ్ చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులని ఆదేశించారు. సన్నరకం వరి ధాన్యం గుర్తించుటకు డయల్ కాలిపర్ డివైస్ ని వీలైనంత తొందరగా తెప్పించాలని జిల్లా మార్కెటింగ్ అధికారి ని ఆదేశించినారు. అదేవిధంగా ఖరీఫ్ మరియు రభి 2023-24 సీజన్ కి సంబంధించి కస్టమ్ మిల్లింగ్ బియ్యం (సిఎంఆర్) అక్టోబర్ 31, 2024 లోగా ఎఫ్సిఐ కి డెలివరి చేయాలని ఆదేశించారు. సిఎంఆర్ డంపింగ్, పాసింగ్ లో ఎలాంటి జాప్యం లేకుండా తగినన్ని రైల్ వాగన్స్ సమకూర్చుకొని, తగినంత స్టోరేజ్ స్పేస్ సమకూర్చుకోవాలని, ఈ విషయంలో గడువు తేదీ లోగా సిఎంఆర్ పూర్తి అయ్యేవిధంగా ఎఫిసిఐ అధికారులు అన్నీ విధాలుగా సహకరించాలని తెలిపారు.. త్వరితగతిన గడువులోగా సిఎంఆర్ డెలివరీ పూర్తి చేసి, తదుపరి ఖరీఫ్ 2024-25 సీజన్కు సంబంధించి ప్రభుత్వం కొనుగోలు చేసిన వరి ధాన్యం దిగుమతికి సిద్ధంగా ఉండాలని రైస్ మిల్లర్లకి ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. రాంబాబు, జిల్లా పౌరసరఫరాల అధికారి ఎస్. జితేందర్ రెడ్డి, జిల్లా మేనేజర్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఉజ్వల భవిష్యత్తుపై తోడ్పాటునందిస్తా

*కరీంనగర్ బ్యూరో, ప్రజాజ్యోతి*



పట్టభద్రులకు అన్ని రంగాలలో ప్రాధాన్యం వచ్చే విధంగా ప్రణాళికలను రూపొందించి అమలు చేయడానికి కృషి చేయడంతో పాటు వారికి ఉద్యోగ కల్పనే ధ్యేయంగా ఉంటానని ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి. నరేందర్ రెడ్డి నేడు కరీంనగర్లో పలు పాఠశాలలను, కళాశాలలను సందర్శించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి పలు ఆత్మీయ సమ్మేళనాలలో పాల్గొని మాట్లాడి రానున్నటువంటి పట్టభద్రుల శాసనసభ శాసనమండలి ఎన్నికలలో ప్రతి ఒక్క అర్హత కలిగిన పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకొని సామాజిక వాతావరణాన్ని నెలకొల్పి అభివృద్ధికి అండగా నిలవాలని మరియు ఉత్తమంగా వ్యవహరించి సమాజానికి తోడ్పాటు అందించే విధంగా ఎదగాలని కోరారు. ప్రస్తుత సమాజంలో పట్టభద్రులకు ఉద్యోగాల కల్పన విషయంలో ఆలస్యం జరిగిన వారికి అన్ని రకాలుగా చేయూతనిస్తానని వారికి ఉద్యోగాలను కల్పిస్తామని చెప్పారు. ప్రవేట్ యాజమాన్యాలతో మాట్లాడి పనిచేసే ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులను జారీ చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. విద్యారంగంలో నూతన ఉరవడిని తీసుకొచ్చే అవసరం ఎంతగానో ఉందని చెప్పారు. విద్యను వ్యాపారం చేయకుండా సమాజ అభివృద్ధికై వ్యాప్తి చేయాలని కోరారు. వచ్చే జూన్ మాసంలో ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ మరియు మెదక్ నియోజక వర్గాలలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి తరపున ఉచిత కోచింగ్ శిక్షణ కేంద్రాలను ప్రారంభిస్తానని చెప్పారు. అదేవిధంగా పోటీ పరీక్షల ఆశావాహుల సౌకర్యార్థమై ఈ దీపావళి పర్వదినాన ప్రత్యేక ఆప్ ను ప్రవేశ పెట్టడం జరుగుతుందని ఆశావాహులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడమే కాకుండా ఉద్యోగ సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని వారు సూచించారు. ఉత్తర తెలంగాణను అన్ని రంగాలను అగ్రగామిగా నిలిపి హైదరాబాద్కు దీటుగా అభివృద్ధి పరిచి ఆర్థిక వనరులను పెంపొందించడంలో కీలకంగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమాలలో పలు విద్యాసంస్థల యజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారుల పని తీరును అభినందించిన కళాకారులు

### కరీంనగర్ కళాభారతి కి పూర్వ వైభవం

### కళాకారులలో పునర్జీవం పోసిన అధికారులు

### జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపిన కళాకారులు

హుజురాబాద్, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి



కళలకు కాణాచి అయిన కరీంనగర్ జిల్లా కళాభారితిని తిరిగి పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ పమేల సత్పతి కి మున్సిపల్ అధికారులకు మేయర్ కి హుజురాబాద్ కళాకారులు కృతజ్ఞతలు తెలిపారు.. ఎందరో కళాకారులకు పురిటి గడ్డగా ఉన్న కరీంనగర్ కళాభారతి అక్కడి నుండే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కళాకారులు ఆ వేదిక మీదనే తమ కళా ప్రయాణాన్ని ప్రారంభించరాని గుర్తు చేసుకున్నారు..తెలంగాణ రాష్ట్రం లోని కలల నిర్వహణలో ప్రథమ స్థానంలో ఉన్న కరీంనగర్ జిల్లా కళాభారతి లైట్ల గోదాముగా మార్చడంతో కలల ప్రోత్సహించడానికి నిర్వాహణ సంస్థలు ముందుకు రాకపోవడం తో ఓపెన్ థియేటర్ లో కూడా కూల్చివేయడంతో కళాకారులు తమ ప్రదర్శనను చిన్న వేదికలకు పరిమితం చేసుకున్నారు..నాటకాలకు శాపంగా మారిన పరిస్థితుల నుండి తిరిగి పూర్వ వైభవాన్ని సంతరించుకోవడం అధికారులు పూనుకోవడం సర్వత్రా కళాకారులలో హర్షం వ్యక్తం చేస్తున్నారు..త్వరత గతిని అన్ని హంగులతో కరీంనగర్ పట్టణ ప్రజలకు కరీంనగర్ జిల్లా ప్రజలకు నగర నడిబొడ్డున ఉన్న కళాభారతిని కాంతివంతం చేయాలని కళాకారుల కోరుతున్నారు..ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వృత్తి కళాకారుల సమైక్య అధ్యక్షుడు జి కృపాదానం ఉపాధ్యక్షులు కనకం రమణయ్య, జిల్లా అధ్యక్షులు సల్వాజి ప్రవీణ్, నిర్వహణ అధ్యక్షులు వి గోపాల్ రావు, హుజురాబాద్ లక్ష్మీనారాయణ, డాక్టర్ విష్ణుదాస్, గోపాల్ రావు, కెడి రాజు, అనిల్ కుమార్, రమేష్, సుధాకర్, రాంనారాయణ గౌడ్, రాజన్న, సదానందం, నటరాజ్,. బంగారం, కిషన్, బాబురావు,డప్పు సురష్,తిరుపతి,తదితరులు పాల్గొన్నారు..

## కలిసికట్టుగా రాణిస్తేనే విజయం సాధ్యం

### అట్టహాసంగా ఎస్ జి ఎఫ్ ఉమ్మడి జిల్లా వాలీబాల్ క్రీడా పోటీలు



సుల్తానాబాద్, అక్టోబర్ 19, ప్రజా జ్యోతి

కలిసికట్టుగా రాణిస్తేనే విజయం సాధ్యం అవుతుందని పెద్దపల్లి డివైఎస్ఓ సురేష్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు,ఎస్సై శ్రవణ్ కుమార్ అన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎస్ జి ఎఫ్ వాలీబాల్ క్రీడా పోటీలు శని వారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉత్సాహంగా జరిగాయి. అండర్ 17 బాల బాలికల వాలీబాల్ పోటీలో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను జిల్లా డివైఎస్ఓ సురేష్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, ఎస్సై శ్రావణ్ కుమార్ క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కరు ఆడడం వలన విజయం సాధ్యం కాదని జట్టు మొత్తం కలిసికట్టుగా రాణిస్తేనే విజయం సాధ్యమవుతుందని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని,గెలుపోటములు సమానంగా తీసుకోవాలని, సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు, వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందని,క్రీడలు ఆడడం వలన ఏకాగ్రత పెరుగుతుందని,క్రీడాకారులు రాణించి జాతీయస్థాయిలో ఆడాలని అన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు ప్రముఖులు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామచంద్రారెడ్డి, పెద్దపల్లి ఎస్ జి ఎఫ్ కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్, కరీంనగర్ వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి గిన్నె లక్ష్మణ్, జగిత్యాల వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి కృష్ణారెడ్డి, కరీంనగర్ పేట కార్యదర్శి యూనిస్ పాషా, పెద్దపల్లి పేట కార్యదర్శి దాసరి రమేష్, అధ్యక్షుడు సురేందర్, ఫిజికల్ డైరెక్టర్స్ ప్రభాకర్, సతీష్, ప్రసాద్, కుమార్, ప్రణయ్, రూప, ఖాజాబీ, సత్యం, సతీష్, సోమశేఖర్, ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు అబ్బయ్య గౌడ్, సాహిరి మహేందర్, కుమార్ కిషోర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థులు వాటర్ ప్యూరిఫైయర్ అందజేత

### 34 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

### రూ. 10 వేలు విలువచేసే ప్యూరిఫైయర్ బహుకరణ



హుజురాబాద్, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి

విద్యాబుద్ధులు నేర్చుకొని ఒక ఉన్నత హోదాలో ఉన్న పూర్వ విద్యార్థులు తమ చదువుకున్న పాఠశాలను మర్చిపోకుండా మంచి నీరును శుద్ధి చేసే యంత్రాన్ని తాము చదువు కున్న పాఠశాల కు పూర్వ విద్యార్థులు బహుకరించారు... హుజురాబాద్ పట్టణంలోని బోర్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990- 91 సంవత్సరంలో ఏడవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు వారు చదువుకున్న పాఠశాల లోని విద్యార్థులకు తమ గుర్తుగా సుమారు పదివేల రూపాయల విలువచేసే మంచి నీరు శుద్ధి చేసే యంత్రాన్ని, నాలుగు ప్లాస్టిక్ కుర్చీలు బహుమానంగా అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలను గుర్తుపెట్టుకుని 34 సంవత్సరాల తర్వాత మంచినీటిని శుద్ధి చేసే యంత్రాన్ని బహుకరించిన పూర్వ విద్యార్థులను పాఠశాల పక్షాన అభినందించారు...ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బండ రాజిరెడ్డి, ఉపాధ్యాయులు తోకల శివారెడ్డి, శ్రీనివాస్, పొలంపల్లి ఆదర్షన్ రెడ్డి, ఆంజనేయులు, రాజయ్య, నాగరాజు, పృథ్వీరాజ్ సింగ్, సరోజ, రేణుక , పూర్వ విద్యార్థులు రావుల వేణు, సంపంగి రాజేందర్, మంచికట్ల కోటిలింగం, ముక్క నరసింగం, జూపాక నరసింగం పాల్గొన్నారు.

## తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా యూత్ విభాగం నూతన కమిటీ నియామకం



కరీంనగర్ బ్యూరో, ప్రజాజ్యోతి

తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా యూత్ విభాగం నూతన కమిటీని యువజన విభాగంరాష్ట్ర అధ్యక్షుడు ఎలిమినేటి సుమన్ రెడ్డి శని వారం కరీంనగర్ లోని ఒక ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో నూతన నియామకాలను అందజేశారు. యూత్ విభాగం అధ్యక్షులుగా గంకిడి శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కంది శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కర్ర అశోక్ రెడ్డి, కార్యనిర్వహక అధ్యక్షులుగా కాంతాల ప్రశాంత్ రెడ్డిలను నియమిస్తూ వారిని శాలువాలతో సన్మానించి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్ష, కార్యనిర్వాహక అధ్యక్షులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర యూత్ అధ్యక్షులు ఎలిమినేటి సుమన్ రెడ్డి కార్యనిర్వాహక అధ్యక్షులు కర్ర అనిల్ కుమార్ రెడ్డి ఏలూరు సంతోష్ రెడ్డి జిల్లా అధ్యక్షులు మంచి సుదర్శన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏనుగు సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతిరెడ్డి, రాష్ట్ర రెడ్డి కరీంనగర్ జిల్లా రెడ్డి సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు వంచ సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర సహాధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డి, మహిళా అధ్యక్షురాలు దెవిరెడ్డి స్వప్నారెడ్డి, రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ర అనిల్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో మైనర్ బాలిక కిడ్నాప్

హుజురాబాద్, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి



హుజురాబాద్ పట్టణంలోని బుడగ జంగాల కాలనీకి చెందిన ఓ మైనర్ బాలిక (16)ని సమీపంలోనే నివసించే శేఖర్ అనే వ్యక్తి కిడ్నాప్ చేసినట్లు స్థానికులు తెలిపారు. సాయిలు- కోమల అనే దంపతుల కుమార్తె నిన్న సాయంత్రం కిరాణం షాప్ కు వెళ్లి వస్తానని ఇంట్లో నుండి బయటకు వెళ్లగ.. బయట అప్పటికే ఆ యువతి కోసం కాచుకొని కూర్చున్న శేఖర్...సదర్ యువతిని కిడ్నాప్ చేసి తీసుకువెళ్లినట్లు స్థానికులు ఆరోపించారు. ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న సదరు యువతినీ శేఖర్ అనే వ్యక్తి భార్య పిల్లలు ఉండగా మైనర్ బాలికను మాయమాటలు చెప్పి ప్రలోభ పెట్టి కిడ్నాప్ చేసి తీసుకువెళ్లినట్లుగా స్థానికులు ఆరోపిస్తున్నారు. నేటి ఉదయం వరకు కుమార్తె ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన అమే తల్లిదండ్రులు హుజురాబాద్ పోలీస్ స్టేషన్లో శేఖర్ పై ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. పోలీసులు శేఖర్ పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. కనిపించకుండా పోయిన యువతి ఆచూకీ తెలిసినట్లయితే హుజురాబాద్ సిఐ కి కాల్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సంఘటనపై సమగ్ర విచారణ జరపాలి

### భాద్యులు ఎంతటివారైనా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము

హుజురాబాద్, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి

హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది అందించే వైద్య సేవలు గిట్టని ప్రైవేటు హాస్పిటల్స్ యాజమాన్యాలు ప్రభుత్వ ఆసుపత్రి పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూర్ రాము ఆరోపించారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి లో గురువారం 8నెలల మృత ఆడ శిశువు లభ్యం పై చోటు చేసుకున్న సంఘటన వివరాలు హాస్పటల్ సూపరింటెండెంట్ ని అన్ని విషయాలు కూలంకషంగా మాట్లాడి అడిగి తెలుసుకున్నానని అన్నారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ నియోజకవర్గంతో పాటు పరిసర 10 మండలాల నుండి ప్రతి నిత్యం వందలాదిమంది రోగులు ఆసుపత్రికి వస్తారని, వారికి ఉచిత వైద్య సేవలు, మందులు అందించడం జీర్ణించుకోలేని ప్రైవేటు హాస్పిటల్స్ యజమాన్యాలే బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు..హుజురాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ లో జరిగిన సంఘటన పై జిల్లా అధికారులు పోలీసులు సిబ్బందితో పాటు సిసి ఫుటేజ్ సమాచారం తో సమగ్ర విచారణ జరిపి బాధ్యులు ఎంత పెద్దవారు అయినా వారి పైన చట్టపరమైన శాఖపరమైన చర్యలు తీసుకోవాలని చెల్పూరి రాము కోరారు.



**మన గుళ్ళు... గోపురాలు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందినప్పటికీ మన పాలకుల... మన ప్రభుత్వాల నిర్లక్ష్యానికి అవి కాలగర్భంలో కలిసిపోయే ప్రమాదం ఉందని పురాతత్వ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. వందల సంవత్సరాల క్రితమే మన పూర్వీకులు... రాజులు... చక్రవర్తులు.... పురాతత్వ శాస్త్రవేత్తల ఊహలకు సైతం అందని విధంగా తీర్చిదిద్దబడిన శిల్పకళలతో కూడిన దేవాలయాలను భావితరాల కోసం కాపాడవలసిన ప్రభుత్వాలు చేతులెత్తేస్తుండడంతో చరిత్ర మనకు అందించిన అపూర్వ కళా సంపద కనుమరుగయ్యే ప్రమాదం ఉంది.** **- జమ్మికుంట, ప్రజాజ్యోతి**

**హామీలన్నీ ఎన్నికల కొరకే...**

**ఇల్లందకుంట రామాలయంకు అభివృద్ధి నిధులు ఎక్కడ...?**

**గత వైభవానికి "మెరుగులు" దిద్దడమే ప్రభుత్వాల "గొప్ప" తనమా ?**

**కాకతీయుల అద్భుత "కళాసృష్టికి సిర్సపల్లి "శివాలయమే" తార్కాణం**

**దేవాలయాలపై రాజకీయపరమైన కుహనాశక్తుల "నీలి నీడలు"**

**"యునెస్కో" వారు స్పందించే వరకు మనవాళ్లు "గాఢ నిద్రలోనే"**



# అపర భద్రాద్రికి ఆదరణ కరువు...

దేశవ్యాప్తంగా భద్రాచలం రామాలయానికి ఎంతటి గుర్తింపు ఉన్నదో.... కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఇల్లందకుంట మండల కేంద్రంలో గల శ్రీ సీతారామ చంద్ర స్వామి వారికి సంబంధించిన రామాలయం కూడా అపర భద్రాద్రిగా పిలవబడుతున్న విషయం జగద్విదితమే. ప్రతి సంవత్సరం రాముల వారి కళ్యాణం భద్రాచలంలో ఏ స్థాయిలో జరుగుతుందో దాదాపు అదే స్థాయిలో ఉత్తర తెలంగాణలోని ఇల్లంతకుంటలో ఈ కళ్యాణ మహోత్సవ ఘట్టం అదే రీతిలో జరుగుతుండడం మన అందరికీ తెలిసిన విషయమే. అయినప్పటికీ ఇల్లందకుంట రామాలయాన్ని నభూతో న భవిష్యత్తు అనే తరహాలో తీర్చిదిద్దవలసిన ప్రభుత్వాలు మొక్కుబడి చర్యలకు మాత్రమే పరిమితం అవుతుండడం పట్ల భక్తులు... సామాన్య ప్రజలనుండి ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఇల్లంతకుంట ఆలయ పరిసరాలలో అపారమైన ల్యాండ్ బ్యాంక్ ఉన్నందున పర్యాటకులను విశేషంగా ఆకర్షించేలా ఈ ప్రాంతాన్ని టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేయడానికి ఏ ఒక్కరూ ముందుకు రాకపోవడం శోచనీయం. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ఆలయం చుట్టూ రాజకీయాలు చేసే నేతలు ఆ తర్వాత తమ హామీలను నిమజ్జనం చేయడం వరకే పరిమితం అవుతుండడం భక్తులను వహించడమే.

## సిర్సపల్లి "శివాలయం" పై అజ్ఞాత శక్తుల "నీలి నీడలు" ?

హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో గల శివాలయం కూడా దాదాపు 11, 12వ శతాబ్దంలో అనగా సుమారు 800సంవత్సరాల క్రితం కాకతీయ రాజులు తమ అద్భుతమైన తెలివితేటలతో...ప్రజ్ఞపాటవాలతో శిల్పకళా వైభవం ఉట్టిపడేలా ఈ ఆలయాన్ని నిర్మించినట్లు చరిత్రకారులు చెబుతుంటారు. దాదాపు 14గుంటల విస్తీర్ణంలో నిర్మించబడిన ఈ ఆలయం పై కొన్ని సంవత్సరాల నుండి గ్రామంలోని కొంతమంది శక్తులు పెత్తనం చలాయిస్తున్నట్లు సమాచారం. రామప్ప... వేయి స్తంభాల గుడి వంటి అపురూపమైన దర్శనీయ స్థలాలకు ఏమాత్రం తీసుకొని రీతిలో అద్భుతంగా చెక్కబడి మానవుని మేధాశక్తికి... అతనిలోని కళాతృష్ణకు ప్రతీకగా దర్శనమిస్తున్న సిర్సపల్లి " శివాలయం " 36 డిగ్రీల కోణంలో నిర్మించబడినట్లుగా తెలుస్తోంది. ఈ ఆలయం ప్రాంగణంలోని కోనేరు స్వయంభు గుండం... కొన్ని శతాబ్దాల క్రితమే తనంతట తానుగా ఉద్భవించడం నేటికీ ఊహకందని విషయం గానే చెప్పుకోవచ్చు. ఎంతగా కరువు కాటకాలు వచ్చినను... ప్రకృతి వైపరీత్యాలు సంభవించినను ఈ కోనేరులో నీరు మాత్రం " ఇంకి " పోనేపోదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. పాతిక సంవత్సరాల క్రితం కెనాల్



లైనింగ్ పనుల కోసం వచ్చిన ప్రసాద్ అండ్ ప్రసాద్ అనే కంపెనీ ఈ ఆలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించిన విషయం విధితమే. ఇక్కడి శివాలయం నుండి అనేక ప్రాంతాలను స్పృశిస్తూ సాక్షాత్తు వేములవాడ వరకు పాదముద్రికలు ఉన్నట్లు సమాచారం. రామప్ప... వేయి స్తంభాల గుడి వంటి దర్శనీయ స్థలాలను తిలకించినప్పుడు ఆ రాతి స్తంభాలను మలచిన తీరును... వివిధ భంగిమలుగా ఆనాటి శిల్పులు తీర్చిదిద్దిన నైపుణ్యాలను... అద్భుత రాతి చెక్కడాలను చూసిన అనుభూతి కలుగడమే కాకుండా ఆ జ్ఞాపకాలు మదిలో స్థిరంగా ఉండిపోతాయి. కానీ రామప్ప... వేయి స్తంభాల గుడి వంటి అద్భుత శిలా సంపద మాదిరిగానే శతాబ్దాల క్రితం నిర్మితమైన సిర్సపల్లి "శివాలయం " మొత్తాన్ని సిమెంట్ తో ఫ్లోరింగ్ చేయడం వల్ల ఈ ఆలయం రాతి స్తంభాలతో నిర్మించబడిందా..... లేక మట్టి దిమ్మెలతో నిర్మించబడిందా అనే విధంగా ప్రస్తుతం దాని పరిస్థితి తయారయింది. దీనంతటికీ గ్రామంలోని కొన్ని అజ్ఞాత శక్తుల స్వార్థపూరిత చర్యలే కారణమని ఊహాగానాలు వినబడుతున్నాయి. శతాబ్దాల క్రితం నిర్మించబడిన అద్భుతమైన కళా సంపదను కాపాడవలసిన నేటితరం వినాశకర విధానాలకు శ్రీకారం చుట్టడం చరిత్ర ఎప్పటికీ క్షమించదని కొంతమంది గ్రామస్తులే బహిరంగంగా వ్యాఖ్యానిస్తుండడం గమనార్హం. సిమెంటు కోటింగ్ వల్ల గత వైభవాన్ని...గత ప్రాశస్త్యాన్ని... గతంలోని తేజస్సును కోల్పోయి ఈ శివాలయం అంద విహీనంగా తయారు కావడం పట్ల నిజమైన భక్తులలో ఆవేదన ఆందోళన వ్యక్తమవుతోంది. వందలాదిమంది శిల్పులు పెద్ద పెద్ద బండరాళ్లను ఏళ్ల తరబడి శ్రమించి అద్భుతమైన కళాఖండాలతో ఈ శివాలయాన్ని నిర్మిస్తే నేడు గత ఆనవాళ్లు కనుమరుగై కళా విహీనంగా దర్శనమిస్తోంది. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెలలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు అనేక గ్రామాల నుండి భక్తజనులు వేలాదిగా తరలివస్తుండడంతో ఈ గ్రామంతో పాటు శివాలయం ప్రాంగణం కిక్కిరిసి దర్శనమిస్తుంటుంది. దాదాపు కొన్ని వేల మందికి ఆరోజు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తుండడం ఆనవాయితీగా వస్తోంది. ఇంతటి ప్రశస్తమైన సిర్సపల్లి శివాలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తేవాలని రోజురోజుకు డిమాండ్ పెరుగుతున్నప్పటికీ ఒక వర్గానికి చెందిన కొంతమంది ఈ ప్రయత్నానికి అడ్డుపడుతున్నట్లు సమాచారం. దేవాదాయ శాఖ అధికారుల అలసత్వం వల్ల ఈ శివాలయం ఎండోమెంట్ పరిధిలోకి వెళ్లడం లేదా.....లేక కొంతమంది స్వార్థపూరిత చర్యల కారణంగా ఆటంకం ఏర్పడుతోందా అనేది ప్రశ్నార్థకంగా తయారైంది.

## "యునెస్కో" వాళ్లు స్పందించే వరకు మన ప్రభుత్వాలు "నిద్రావస్థలోనే" ?

ప్రపంచ ప్రాచిన వారసత్వ సంపదగా రామప్ప.... వేయి స్తంభాల గుడి ప్రాంతాలను యునెస్కో వాళ్లు గుర్తించే వరకు మన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిద్రావస్థలోనే ఉండడం దారుణమైన విషయమని... యునెస్కో స్పందన తర్వాత బిజెపి నేత కిషన్ రెడ్డి పర్యాటక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కేంద్రం నుండి కొన్ని నిధులు మంజూరు చేయించారని... ఆ తర్వాత పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందన తయారైనట్లు విమర్శలు వెలువెత్తుతున్నాయి. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే ప్రపంచంలోనే అత్యంత బిగ్గెస్ట్ జన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క... సారలమ్మలు కొలువుండే ప్రాంతాన్ని కొన్నివేల కోట్లతో అభివృద్ధి చేయవలసి ఉన్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం విషయంలో పోటీపడుతుండడం ఎంతైనా బాధాకరం. ఇప్పటికైనా ప్రభుత్వాలు చొరవ చూపి మన ఆలయాలను... మన శిల్పకళ సంపదను పదిలంగా కాపాడినప్పుడే ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆనాటి తరాలకు చెందిన " శిల్పుల " ప్రజ్ఞ పాటవాలను మనం గుర్తించినట్లు అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదేమో అనిపిస్తుంది..

# పకడ్బందీగా ధాన్యం కొనుగోలు చేపట్టాలి...

**సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి**

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**



*సుల్తానాబాద్, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి*

ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్లో ధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.శనివారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సుల్తానాబాద్ సర్కిల్ లో ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలో గల 8 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో మొత్తం 57 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, సుల్తానాబాద్ ప్రాంతంలో వరి కోతలు ముందుగా జరిగే నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గన్ని బ్యాగులు ,ప్యాడ్ క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలని , ధాన్యం కొనుగోలు కేంద్రాల దగ్గర పరిసరాలను శుభ్రం చేయాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద టెంట్, త్రాగు నీరు, కుర్చీలు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వర్షాల దృష్ట్యా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. సన్న రకాల ధాన్యం కొనుగోలు వివరాలను టామ్ టామ్ చేయాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు, మద్దతు ధర ,రైతులు తీసుకురావాల్సిన డాక్యుమెంట్లు వివరాలు తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. సన్న రకం దాన్యం నాణ్యత వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ధ్రువీకరిస్తారని అన్నారు. ఏ.ఈ.ఓ టోకెన్ నెంబర్, ధాన్యం రకం వివరాలు, ధాన్యం పరిమాణం,నాణ్యత మొదలగు అంశాల సర్టిఫికెట్ పరిశీలించి కాంటా పెట్టాలని అన్నారు. కోనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన హామాలీలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వివరాలను ఆన్లైన్లో ఎంటర్ చేసి ట్రాక్ షీట్ జనరేట్ చేయాలని,రైతులకు 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు అవసరం మేర పెట్టుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల, సుల్తానాబాద్ తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించాలి



*సుల్తానాబాద్, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి*

5 మండలాలకు ముఖ్య కూడలిగా ఉన్న సుల్తానాబాద్ 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో గ్రామీణ ప్రాంతాల నుండి వస్తున్న ప్రజలకు నిరుపేదలకు సరైన వైద్య సేవలు అందించడం లేదని శనివారం ధర్మసమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆవునూరు సతీష్ మండల నాయకులు ఏ దుళ్ల శంకరయ్య క్యాదసి రాజు మారుపాక రమేష్ కన్నూరి ప్రభాకర్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీపీ షుగర్ మాత్రలు ప్రభుత్వాసుపత్రిలో సరిపోయేంత ఇవ్వకపోవడంతో ప్రజలు రెండు మూడు రోజులకు ఒకసారి ప్రభుత్వ ఆసుపత్రి చుట్టూ ప్రదక్షిణలు చేయడం జరుగుతుందని ఒక నెల రోజుకు సరిపోయే బీపీ షుగర్ మాత్రలను అందించాలని వారు డిమాండ్ చేశారు. ఇకపోతే గర్భిణీ స్త్రీలు సుల్తానాబాద్ ప్రభుత్వాసుపత్రికి రావాలంటే జంకె పరిస్థితి దాపురించిందని వైద్యుల నిర్లక్ష్యంతో సరియైన సమయంలో డెలివరీ చేయక పెద్దపల్లి కరీంనగర్ వంటి ప్రభుత్వ ఆసుపత్రులకు పంపించడంతో నిరుపేద గ్రామీణ ప్రాంత గర్భిణి స్త్రీలు సుదూర ప్రాంతాలకు వెళ్లలేక ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లడంతో అప్పుచేసి మరి లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి పరిస్థితి దాపురించిందని వినతిపత్రంలో కోరారు. అంతేకాకుండా ఆపరేషన్లు నిర్లక్ష్యం చేయడం పసిగుడ్డులు ఆసుపత్రుల్లో చనిపోవడం వలన ప్రభుత్వ ఆసుపత్రి అంటేనే గర్భిణీ స్త్రీలు జంకె పరిస్థితి దాపురించిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు సరిపోయే మందులు లేక కూడా నాన్న ఇబ్బందులు పడుతున్నారని, రాత్రి వేళలో పాములు తేలు వంటి విష పురుగులు కుట్టిన సకాలంలో వైద్యం అందడం లేదని అన్నారు. ఆస్పత్రి పర్యవేక్షకురాలు రమాదేవి నిర్లక్ష్యంతోనే ఇదంతా జరుగుతుందని ఇప్పటికైనా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని ఆవునూరు సతీష్ శంకరయ్య రమేష్ రాజు ప్రభాకర్ తదితరులు కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ రైతు భరోసా పై బీఆర్ఎస్ నిరసన

**అన్ని మండల కేంద్రాల్లో నిరసనకు పిలుపు**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



*జమ్మికుంట, అక్టోబర్19, ప్రజాజ్యోతి*

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ రైతు భరోసా ఎకరానికి 15వేల రూపాయలు రైతులకు అందించడంలో విఫలమైందని దీనిపై హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో నేడు ఆదివారం ఉదయం 10గంటలకు పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు..రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టి రైతులని మోసం చేస్తూ వడ్లకి ఇచ్చే బోనస్ కూడా రైతులకు అందించకుండా ఈ సీజన్ నుండి ఇస్తా అని రైతులను మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా నేడు అన్ని మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసన విజయవంతం చేయాలని ఆదేశించారు..

## మల్లాపూర్ నుండి హైదరాబాద్ బస్సు ను వెంటనే ప్రారంభించాలి

**– మంత్రులను కోరిన జువ్వాడి కృష్ణారావ్**



*మల్లాపూర్, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి*

మల్లాపూర్ మండలకేంద్రం నుండి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు ఆర్టీసీ బస్సును వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరారు.ఈ మేరకు శనివారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లోని నివాసంలో మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు.అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రి శ్రీధర్ బాబును కూడా హైదరాబాదులోని నివాసంలో కలిశారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గం సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## రెడ్డి ఐక్యవేదిక జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



*మల్లాపూర్, అక్టోబర్19, ప్రజాజ్యోతి*

రెడ్డి ఐక్యవేదిక జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోష్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల భూమ రెడ్డి అధ్యక్షతన ఎన్నికలు నిర్వహించగా నూతన అధ్యక్షునిగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బద్దం శ్రీనివాస్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడిగా మేడారపు సతీష్ రెడ్డి లని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రెడ్డి ఐక్య వేదిక రాష్ట్రస్థాయిలో బలమైన వేదికను రెడ్డి హక్కుల కోసం పోరాడుతున్నది రెడ్డి ఐక్యవేదిక అని,రెడ్డిల ఐక్యత కోసం నూతన కార్యవర్గం ఎల్లవేళలా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతిరెడ్డి,యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సుమన్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి,ఐక్యవేదిక నాయకులు రవీందర్ రెడ్డి,మహేందర్ రెడ్డి,మోహన్ రెడ్డి,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో రోడ్డును చదును చేయించిన యువ నాయకుడు



*జగిత్యాల, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి*

రాయికల్ మండలం, అల్లిపూర్ గ్రామంలో వెంకటేశ్వర స్వామి దేవస్థానము ఎల్లమ్మ గుడి దారిని సొంత ఖర్చులతో చదును చేయడం జరిగింది. ఏ అధికారులు చేయలేని పని ఒక యువ నాయకుడు ఎంబారి వెంకట్ రెడ్డి తన సొంత ఖర్చులతో వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఎల్లమ్మ గుడికి పోయే దారిని భక్తులకు , రైతులకు, కల్లుగీత కార్మికులకు ఇబ్బందికరంగా ఉండడంవల్ల ఆలోచించి జెసిబి సాయంతో పిచ్చి మొక్కలను, తోవ్వను చదును చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని ఎంబారి వెంకట్ రెడ్డిని అల్లిపూర్ గ్రామ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## గౌడ కుల సభ్యులు , రైతుల కృతజ్ఞతలు..



*జగిత్యాల, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి*

రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో ఎల్లమ్మ గుడి కి వెళ్ళే త్రోవ కి గౌడ సంఘ సభ్యులు మరియు రైతులు నడవడానికి ఇబ్బందిగా ఉండడంతో వారి ఇబ్బందులను చూసి స్వయంగా తన సొంత ఖర్చులతో జేసిబి సాయంతో అటుగా వెళ్లే దారిని మరియు ఇరువైపుల చెట్లను క్లీన్ చేసిన అల్లీపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎంబారి వెంకటేష్ ...ఇట్టి నిర్ణయాన్ని తక్షణమే తీసుకొని గ్రామ అభివృద్ధి కొరకు ముందుకు వచ్చిన వెంకటేష్ ను గ్రామ ప్రజలు మరయు రైతులు అభినందించారు..ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు , గ్రామ రైతులు మరియు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు...

## జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో మాక్ పోలింగ్ సందడి



*జమ్మికుంట, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి*

ఎన్నికల నిర్వహణ, పోలింగ్, ఈవీఎంపై ఓటింగ్ విధానం, కౌంటింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం జమ్మికుంట పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నమూనా ఎన్నికలు నిర్వహించామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల సదానందం తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవసమాజ నిర్మాణంలో ఓటరు బాధ్యత, ఎన్నికల సమయంలో ఓటర్ మద్యం డబ్బు వస్తువులకు లోనై ఓటేస్తే గెలిచిన లీడర్ ప్రజలకు ఏ విధంగా సేవ చేస్తాడో విద్యార్థులకు అవగాహన కల్పించమని తెలిపారు... నమూనా పోలింగ్ లో భాగంగా విద్యార్థులచే నామినేషన్ ప్రక్రియ, స్కూటీని,ఎన్నికలకు గుర్తులను కేటాయించడం, విద్యార్థులు ప్రచారం చేసే ప్రక్రియ నిర్వహించమన్నారు... దీని ద్వారా విద్యార్థులకు చిన్నతనంలోనే ఎన్నిక విధానము – నాయకత్వ లక్షణాలు నిస్వార్ధ సేవ అందించాలనే భావన నెలకొంటుందని అన్నారు..నమూనా పోలింగ్ నిర్వహించిన పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పుల్లూరి చంద్రశేఖర్, వెంకటరెడ్డి లను ప్రధానోపాధ్యాయులు ఆకుల సదానందం అభినందించారు...ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సదానందము, సంతోష్, రవీందర్ రెడ్డి, స్రవంతి, యేసుమని,శ్రీనివాస్,స్వామి,లక్ష్మి ,వనజ,సమ్మయ్య,సంపత్,జ్యోతి,శైలజ, పద్మ, ప్రభాకర్, ప్రేమలత, శ్రీనివాసరావు, త్రివేణి, వరదరాజులు, తిరుమల, మీనాక్షి ఎల్లయ్య ,శైలజ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో జర్నలిస్టు సుదర్శన్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

–దాడి చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి..

–డిజెఎఫ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ దేవి రాజలింగు..



*ఎండపల్లి, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి*

ఇల్లందులో ఆదాబ్ హైదరాబాద్ జర్నలిస్టు సుదర్శన్ పై జరిగిన దాడి హేయమైన చర్యలని డిజెఎఫ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ దేవి రాజలింగు అన్నారు. డిజెఎఫ్ ( డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ) జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి, డిజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మోటపలుకుల వెంకట్ ఆదేశాల మేరకు ఇల్లందు జర్నలిస్ట్ నిట్టు సుదర్శన్ పై జరిగిన దాడికి నిరసనగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో పాత్రికేయులతో కలిసి దేవి రాజలింగు శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ నిస్వార్థంగా ప్రజలకు నిజాలను నిర్భయంగా చూపిస్తు సేవ చేస్తున్న జర్నలిస్టులపై దాడులు, హత్యాహత్నాలు, అక్రమ కేసులు పెట్టడం లాంటి చర్యలను అరికట్టాలని, జర్నలిస్టుల భద్రతకై జీవో తేవాలని, ఘటనపై పటిష్ఠ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై జరిగే దాడుల వంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి దాడికి యత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిజేఎఫ్ మండల అధ్యక్షులు గౌరి ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు ఎలుక భగవాన్, ప్రధాన కార్యదర్శి బండి శ్రీధర్, జగిత్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి మనోజ్, కార్యవర్గ సభ్యులు వైద్య సతీష్, ఎండి రియాజ్, సాగర్, కాల్వ రమేష్, బచ్చలి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి నిండు ప్రాణాలను కాపాడిన హోంగార్డులు

**రాత్రి 11గంటలకు డయల్ 100కి కాల్**

**స్పందించిన జమ్మికుంట పోలీసులు**

**హోంగార్డులను అభినందించిన సీఐ వరగంటి రవి**



*జమ్మికుంట, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి*

జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన యువకుడి నిండు ప్రాణాన్ని కాపాడి వారి కుటుంబ సభ్యులకు అప్పగించి మానవత్వాన్ని చాటుకున్న జమ్మికుంటకి చెందిన హోంగార్డులు. జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి తెలిపిన వివరాల ప్రకారం కేశవపట్నం మండలం కొత్తగట్టు గ్రామానికి చెందిన అంబాల రాహుల్ (21) అనే యువకుడు జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ సమీపం కు వచ్చి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి నేను ఆత్మహత్య చేసుకుంటున్నాను అని తెలిపాడు..ఈ విషయం తెలిసిన రాహుల్ బావ మొలుగూరి శ్రీధర్ వెంటనే 100 నెంబర్ కు ఫోన్ చేసి విషయం తెలుపగానే ఆ విషయాన్ని జమ్మికుంట పోలీసులకు సమాచారం అందించారు. సుమారు రాత్రి 11గంటల ప్రాంతంలో ఈ విషయాన్ని తెలుసుకున్న జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న హోంగార్డులు ఆనంద్, విజేందర్ లు హుటాహుటిన బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ సమీపంలో రాత్రిపూట వెతకగా రైల్వే ట్రాక్ పై ఆత్మహత్యయత్నం చేసుకోవడానికి యువకుడు కూర్చొని కనబడగా వెంటనే హోంగార్డులు ఆ యువకుడిని తీసుకొని జమ్మికుంట పోలీస్ స్టేషన్ కి తరలించారు. అనంతరం ఆ యువకుడు తెలిపిన వివరాల ప్రకారం కేశపట్నం మండలం కొత్తగట్టు గ్రామానికి చెందిన అంబాల పోచయ్య యువకుడి తండ్రిని పిలిచి వారికి అప్పగించారు. అర్ధరాత్రి సమయంలో 100 నెంబర్ కి వచ్చిన ఫోన్ కాల్ కు స్పందించి, క్షణిక ఆవేశంలో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన రాహుల్ నిండు ప్రాణాన్ని కాపాడిన హోంగార్డులు ఆనంద్, విజేందర్ లను పట్టణ సీఐ వరగంటి రవి అభినందించారు..

## దివ్యాంగులకు ఉచిత బస్ పాసుల పంపిణీ



*హుజురాబాద్, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి*

హుజూరాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో దివ్యంగులకు ఉచిత బస్ పాస్ శనివారం పంపిణీ చేశారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం కనుకులగిద్ద గ్రామంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో 40 మంది దివ్యాంగులకి ఉచిత బస్ పాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ, దివ్యంగులు ఆర్టీసీ ఉచిత బస్ పాస్ లను వినియోగించుకోవాలన్నారు. ఆర్టీసి బస్సులో ప్రయాణం సురక్షితం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కారోబార్ ఎం సురేందర్, ఆర్టీసీ సిబ్బంది జి.ఎస్ రెడ్డి, ఎల్లయ్య, సాయిచరణ్, గ్రామ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కో - కన్వీనర్ గా రాదండి వెంకటేష్ నియామకం

*కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి*



కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన వెంకటేశ్ ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ రాష్ట్ర కో,కన్వీనర్ గా రాదండి వెంకటేష్ నుతెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ నియమిస్తూ నియామకపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా రాధండి వెంకటేష్ మాట్లాడుతూ గడిచిన పది సంవత్సరాల కాలంలో తెలంగాణ ఉద్యమకారుల గురించి ప్రభుత్వం పట్టించుకోలేదు ఆరు సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం, తెలంగాణ ఉద్యమకారుల గొంతుకగా నిలబడింది నాకు అప్పగించినటువంటి బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకులు చీమ శ్రీనివాస్, ఓరుగంటి ఆనంద్, మోతే ఎల్లారెడ్డి, కరీంనగర్ జిల్లా చైర్మన్ కుమారస్వామి కి కృతజ్ఞతలు తెలిపారు,

## బీజేపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

**బీజేపీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి**



*జమ్మికుంట, అక్టోబర్19, ప్రజాజ్యోతి*

భారతీయ జనతా పార్టీ సభ్యత్వాలకు గ్రామ గ్రామాన ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని ఇల్లందకుంట మండల బిజెపి అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు.. శనివారం ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు..ఈ సందర్భంగా సింగిరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ దేశంలో అతి పెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిన బిజెపి పార్టీ పై విద్యావంతులకు, విద్యార్థులకు, రైతులకు, తెలంగాణ ప్రజలకు గడిచిన 10ఏండ్లలో నమ్మకం పెరిగి వారే స్వచ్ఛందంగా బిజెపి సభ్యత్వాలు తీసుకుంటున్నారని అన్నారు..ఈ కార్యక్రమంలో బీజేపీ మండల సభ్యత్వ కోఆర్డినేటర్ కొత్త శ్రీనివాస్, రేణుకుంట్ల కుమార్, మురహరి శంకర్, ఉప్పు దుర్గయ్య, న్యాల లింగన్న, మహంకాళి రమ, బొమ్మడి తిరుపతి, గురుకుంట్ల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు..

## కొత్తపల్లి నుండి హుస్నాబాద్ కు నాలుగు లైన్ల రోడ్ల విస్తరణకు నిధులు మంజూరు

**మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి**



*చిగురుమామిడి, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి*

కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు 4లైన్ల రోడ్ల విస్తరణకు రూ.77.20కోట్లు మంజూరు చేయించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు రాజీవ్ రహదారి 4లైన్ల విస్తరణ కోసం రూ. 77.20 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయటం సంతోషంగా ఉందన్నారు.దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతున్న కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వెళ్ళే ప్రయాణికుల సమస్యలు తీర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు,రోడ్లు,భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ కు తిరుపతి రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.కరీంనగర్ నుండి హుస్నాబాద్ వైపు 4లైన్ల రోడ్డు కు నిధులు మంజూరు కావటంతో నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని కంది తిరుపతిరెడ్డి పేర్కొన్నారు.అధికారంలోకి వచ్చిన తక్కువ సమయంలోనే హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని తిరుపతిరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతారని తిరుపతిరెడ్డి తెలిపారు.

## బెస్ట్ షార్ట్ ఫిలిం డైరెక్టర్ అవార్డు గ్రహీత ముగిలోజు రాముకు సన్మానం

*కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి*

ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ఆఫ్ ఒడిశా లో బెస్ట్ డైరెక్టర్ అవార్డ్ అందుకున్న కరీంనగర్ జిల్లాకు చెందిన షార్ట్ ఫిలిం డైరెక్టర్ ముగిలోజు రాము ను శనివారం రోజున సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ రంగు భాస్కరాచారి అభినందించి ఘనంగా సన్మానించారు. రాము విరాట్ క్రియేషన్స్ స్థాపించి 1500లఘు చిత్రాలను దర్శకత్వం వహించినందుకు, అందులో ముఖ్యంగా గంజాయి డౌన్ డౌన్ అనే లఘు చిత్రంలో రాము దర్శకత్వ ప్రతిభకు ఇంటర్నేషనల్ అవార్డు లభించింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మియ్యపురం లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.